క్లుప్తంగా

29న తైబజార్ వేలం

మరికల్: మండల కేంద్రంలోని తైబజార్ వేలంను ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీనివాస్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ. 50 వేలు డిపాజిట్ చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఉదయం 9 గంటలకు తైబజార్ వేలం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

మద్దూరు: ప్రతి గురువారం మద్దూరు పట్టణంలో నిర్వహించే పశువుల సంత, తైబజారుకు ఈ నెల 27న వేలం నిర్వహించనున్నారు. ఈ మేరకు పాల్గొనడానికి 40 మంది వేలం రుసుము చెల్లించినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పశువుల సంతకు 20 మంది, తైబజారుకు 20 మంది వేలంలో పాల్గొనడానికి అర్హులు అన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే వేలంలో అర్హులు పాల్గొనాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

కోస్గి: కమిట్ మెంట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన కామినేని హస్పిటల్స్ వారి సహకారంతో శనివారం ఉచిత ఆర్థో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో కోస్గి, మద్దూరు, అదేవిధంగా వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల వారికి పరీక్షలు చేశారు. డాక్టర్ కామరాజు, ఆస్పత్రి వైద్య బృందం, కమిట్ మెంట్స్ ఈడీ ఝాన్సీ రాణి, కో ఆర్డినేటర్స్ దస్తయ్య, రాధమ్మ, చంద్రయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

'రేషన్ డీలర్ల నియామకాల్లో అక్రమాలు'

మరికల్: జిల్లాలో కొత్తగా చేపట్టిన రేషన్ డీలర్ల నియామకంలో అక్రమాలు జరిగినట్లు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ఆరోపించారు. మరికల్‌లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియామకాల్లో అర్హత సాధించిన వారిని కాకుండా అధికార పార్టీ వర్గం సిఫారసు చేసిన వారిని నియమించడం సరికాదన్నారు. అధికారులు వారితో కుమ్మక్కై అనర్హులను నియమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయంపై కలెక్టర్ స్పందించి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చంద్రయ్య, చెన్నయ్య, వెంకటయ్య, అశోక్, బాల్‌చందర్ పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు

నర్వ: పాథర్చేడ్‌లోని మాదాసీ, మాదారి కురువ సంఘం కమ్యూనిటీహాల్ పక్కన శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ బోరు వేయించారు. సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు చర్యలు తీసుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. చెన్నయ్యసాగర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. నాయకులు శరణప్ప, కోట్లశ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్ : టీడీపీ నియోజక వర్గ కో–ఆర్డినేటర్ వినయ్‌మిత్ర నేతృత్వంలో శనివారం ఇంటింటి ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, శివకుమార్, నాయకులు భాస్కర్‌రెడ్డి, అవుటి వీరన్న, యాబన్న, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభోగం తీసుకొద్దామని పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెంకటప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రవి, లాలు, వెంకటేష్, శ్రీను, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల



ఊట్కూరు: మండలంలోని బిజ్వార్‌లో శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని ప్రతిగ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. యువకులు భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, గోపి, బాలప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో



దామరగిద్ద: బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సీపీఎం చేపట్టిన జన చైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి గోపాల్, జిల్లా నాయకుడు అంజిలయ్యగౌడ్ కోరారు. మండల కేంద్రంలో శనివారం బస్సుయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నిజామాబాద్‌లో ప్రారంభమైన బస్సు యాత్ర ఈ నెల 27న జిల్లా కేంద్రానికి చేరుకుంటుందన్నారు. నాయకులు శివకుమార్, జోషి, ప్రకాష్, వెంకటప్ప, హన్మంతు, మల్లేష్ శ్రీనివాస్ భీంషన్‌లు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు

- గ్రంథాలయాల నిర్వహణలో నిర్లక్ష్యం
- అటెండర్లతో నెట్టుకొస్తున్న వైనం



రాక్‌లలో పుస్తకాలు



ఊట్కూర్ గ్రంథాలయ భవనం



గంథాలయంలో విరిగిన కుర్చీలు

ఊట్కూర్ : మండలంలోని ఆయాగ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాల నిర్వహణలో బాధ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మౌలిక వసతుల కల్పనలోనూ విఫలమవుతున్నారు. అంటెడర్లతో నెట్టుకొస్తున్నారు. దీంతో నిత్యం ఆయా గ్రంథాలయాల వద్దకు వచ్చే పాఠకులు, ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రంథాలయాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, కనీస సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా చోట్ల ఏర్పాటు చేసిన పుస్తక భాండాగారాలు నిరుపయోగంగా మారుతున్నాయని, ఏళ్లుగా సమస్యలకు నిలయాలుగా ఉంటున్నాయని చెబుతున్నారు.

ఊట్కూర్‌లో పరిస్థితి ఇలా..

ఊట్కూర్ గ్రంథాలయంలో దాదాపు 5వేల పైచీలుకు పుస్తకాలు ఉన్నాయి. దాదాపు 200 మంది వరకు పాఠకులు సభ్యత్వం కలిగి ఉన్నారు. దిన పత్రికలు, పుస్తకాలు చదివేందుకు నిత్యం ఇక్కడికి దాదాపు 100 మంది వరకు పాఠకులు, విద్యార్థులు వస్తుంటారు. దీంతో ఈ గ్రంథాలయం నిత్యం సందడిగా ఉంటుంది. కానీ బాధ్యులు మాత్రం సరైన నిర్వహణ చేపట్టడం లేదు. అంటెడర్‌తో నెట్టుకొస్తున్నారు. 5 ఏళ్ల క్రితం లైబ్రేరియన్ పదవి విరమణ పొంది వెళ్లిపోయాక ఆయన స్థానంలో ఇతరులను భర్తీ చేయలేదు. విరిగిపోయిన కుర్చీలు, వెలుతురు సరిగా లేకపోవడం, తాగునీటి వసతి, పుస్తకాలు పెట్టే బీరువాలు లేకపోవడం వంటి అనేక సమస్యలు ఇక్కడ దర్శనమిస్తున్నాయి. దీంతో పాఠకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించేందుకు కృషిచేయాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు విన్నవించాం

ఇక్కడ అంటెడర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. గ్రంథాలయం ఏళ్లుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. కనీస వసతులు లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. 5ఏళ్ల క్రితం లైబ్రేరియన్ పదవీ విరమణ పొందారు. నూతనంగా ఎవరినీ నియమించలేదు.

– రమేశ్, గ్రంథాలయ అటెండర్, ఊట్కూర్

మౌలిక వసతులు కల్పించాలి

గ్రంథాలయం ఏళ్లుగా అనేక సమస్యలతో దర్శనమిస్తోంది. మౌలికవసతుల కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గదులు చీకటిగా ఉంటున్నాయి. లైబ్రేరియన్ లేక 5 ఏళ్లు అవుతోంది. అంటెడర్‌తో గ్రంథాలయాన్ని నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలి.

–కె. నారాయణ, ఊట్కూర్

'బీజేపీతోనే అభివృద్ధి'



ధన్వాడ: కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం శక్తి కేంద్రాల కమిటీల నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల బీజేపీ పాలనలో దేశం అనేక అంశాల్లో పురోగతి సాధించిందన్నారు. కార్యక్రమంలో నర్సన్‌గౌడ్, ఉదయభాను, గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఉమేష్, రామచంద్రయ్య, పాల్గొన్నారు.

ఫ్యాన్ల వితరణ

ధన్వాడ: మండల కేంద్రంలోని ఊర్దూ మీడియం పాఠశాలకు మాజీ ఎంపీటీసీ గౌనిశ్రీనివాస్ తన సొంత ఖర్చులతో ఫ్యాన్లు వితరణ చేశారు. వీటిని శనివారం పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ మేరకు వారు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాలలకు పుస్తకాల పంపిణీ



గ్రంథాలయ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మరికల్: మండలంలో ఎంపిక చేసిన పాఠశాలలకు శనివారం నోడల్ అధికారి శ్రీరామలింగం గ్రంథాలయ పుస్తకాలు, పోస్టర్లు, కార్పెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేడ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ పుస్తకాల ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి, విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, సదన్‌రావు, సిఆర్‌పిలు శివకుమార్, అరుణ పాల్గొన్నారు.

నర్వ: పాఠశాలలో ఏర్పాటు చేసే గ్రంథాలయాల వల్ల విద్యార్థుల జ్ఞానసముపార్జనకు తోడ్పాటునందిస్తాయని ఎంఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం నర్వ ఎమ్మార్సీలో 8 పాఠశాలలకు గ్రంథాలయాల ఏర్పాటుకు పుస్తకాలను, పోస్టర్లను, కార్పెట్‌లను హెచ్‌ఎంలకు అందించారు. హెచ్‌ఎంలు వెంకటేష్, మల్లేష్, రమేష్, భాను, తిరుపతయ్య, సీఆర్పీలు నర్సిములు, రోజ తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నారాయణపేట రూరల్ : పట్టణంలోని కృష్ణగోకులం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక రోజు తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఉమాదేవి, డైరెక్టర్ పవన్, మధుసూదన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి పాల్గొన్నారు.

'సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కోస్గి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. కోట్లలో అప్పులు చేస్తూ ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమయ్యాయని టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్ కుమార్ అన్నారు. ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని మండల పరిధిలో చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో మద్దతు యాత్రలో పాల్గొని అన్నారు. సర్జఖాన్‌పేట లో శనివారం యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

కోస్గి: కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో వేటు వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర విజయవంతమై దేశ ప్రజలు ఆయన వైపు చూస్తుందన్న చేదు నిజాన్ని జీర్ణించుకోలేక మోదీ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందన్నారు. టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, కౌన్సిలర్లు ఇద్రీస్, నాయకులు సలీం, హరీష్, ఫెరోజ్, లక్ష్మీ నారాయణ, సుధాకర్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

కార్యకర్తలు పార్టీని వీడలేదు

మాగనూర్: మండల పరిధిలోని మందిపల్లి గ్రామంలో శుక్రవారం తమ పార్టీ కార్యకర్తలు కొందరు బీఆర్ఎస్‌లో చేరారని వస్తున్న వార్తల్లో నిజం లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. గ్రామం నుంచి ఎవరూ కాంగ్రెస్‌ను వీడలేదని అన్నారు. కార్యకర్తుల అధైర్యపడవద్దని, పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

వనరులను రక్షించుకోవాలి



విద్యార్థులతో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ సభ్యులు

మద్దూరు: ప్రకృతి సిద్ధంగా వచ్చిన వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ డైరెక్టర్ సాయిభాస్కర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మద్దూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో 'యంగ్ ఎర్త్ లీడర్' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూమి, గాలి నీటి కాలుష్యాన్ని నివారించేందుకు అంకిత భావంతో పనిచేయాలన్నారు. నేలతల్లి సుభిక్షంగా ఉంటేనే భావితరాలు సుఖంగా జీవిస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థి దశ నుంచే కాలుష్య నివారణ కోసం చెట్లను పెంచాలని, నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాష్ సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమం అడ్వైజర్ శివ, పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు వెంకటప్ప, వెంకట్‌రాం రెడ్డి, ఆశప్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం



దామరగిద్ద: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వారం రోజుల పాటు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన నిర్వహించిన కళాకారులను నారాయణపేట 14 వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు శశికుమార్ సుజాత దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటక పంతులు, కళాకారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నారాయణపేట రూరల్ : పట్టణంలోని దూల్‌పేట శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశభక్తి, దైవభక్తి పాటలకు నృత్యాలు చేసి అలరించారు. అదేవిధంగా రైతులు, సైనికుల ప్రాధాన్యతలతో కూడిన నాటికలు చేపట్టి ఆకట్టుకున్నారు. అంతకుముందు వ్యాయామం, యోగా, లేజీమ్స్, కరాటే, పిరమిడ్స్, కోలాటం వంటి ప్రదర్శనలు ఇచ్చారు. పలువురు వక్తలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటయ్య, బాలరాజు, శంకర్, సీతారాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీవైస్ చైర్‌పర్సన్

మరికల్: గ్రామాల్లో సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీవైస్ చైర్ పర్సన్ సురేఖ అన్నారు. మరికల్‌లోని కర్రెమ్మ ఆలయ సమీపంలో సీసీరోడ్డు పనులు శనివారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్ గోవర్ధన్, ఉపసర్పంచ్ శివ, బసంత్, రామస్వామి, గోపాల్, రాములు, జగదీశ్, కమల్, వెంకటన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వీరభద్రేశ్వరస్వామి ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

దామరగిద్ద: మండలలోని క్యాతన్‌పల్లిలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం స్వామి వారికి రుద్రాభిషేకం, పల్లకీసేవా, నందికోలుతో పురంతులసేవా నిర్వహించారు. రాత్రి పది గంటలకు పూల పథోత్సవం చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున అగ్నిగుండ ప్రవేశం, ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం రాత్రి ఎనిమిది గంటలకు డోలారోహణం, భజన సంకీర్తనలు తదితర కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు తెలిపారు.

కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు రివ్యూ మీటింగ్

నారాయణపేట రూరల్ : జిల్లాలోని అన్ని పీఎస్‌లలో కోర్టు డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసు ఆఫీసర్లకు సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు శనివారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దర్యాప్తు, ప్రాసిక్యూషన్, ఇన్వెస్టిగేషన్ చేయాల్సిన పద్ధతిని వివరించారు. సాక్షులు, నిందితులను కోర్టుకు హాజరు పరిచే విధానం, సకాలంలో కేసులు పూర్తి అయ్యేవిధంగా తీసుకోవాల్సిన చర్యలు తెలియజేశారు. కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

పరేడ్‌తో ఆరోగ్యం

నారాయణపేట రూరల్ : నిత్యం ఆసనాలు వేయడం, యోగా చేయడంతో పాటు వారానికి ఒకసారి పరేడ్‌లో పాల్గొంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందుతామని ఆర్ఐ విజయ్‌కుమార్, ఎస్ఐ శ్రీనివాస్ రావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయ మైదానంలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పోలీసు రోజూ వ్యాయామం చేయాలని, ప్రతి ఒక్కరు రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. సరీ్వసులో ఎమైనా సమస్యలు ఉంటే ఎస్పీని కలిసి పరిష్కరించుకోవాలన్నారు.

వేడుకగా విశ్వనాథస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పూజల్లో పాల్గొన్న భక్తులు

కోస్గి: మున్సిపల్ పరిధిలోని మల్‌రెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠ శనివారం వేడుకగా నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శనివారం తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి, గౌరి పూజ, స్వస్తి శివ పుణ్యాహవాచనం, పంచ గవ్య ప్రాశన, ఆఖండ దీపారాధన. యాగశాల ప్రవేశం, అగ్ని ప్రజ్వలనం, లక్ష్మీగణపతి హవనం, విగ్రహ సంస్కారం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని పలువురు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వైదిక తపోనిధి రుద్రాక్షల మఠం అమరలింగ స్వామి ఆధ్వర్యంలో వేడుకలు సాగుతున్నాయి.

పోషకాహార ప్రదర్శన



దామరగిద్ద: పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని కందెన్‌పల్లి రెండో అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ ప్రమీల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నీతా, ఉప సర్పంచ్ రాములు యాదవ్ హాజరై మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం దశరథ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మద్దెల్‌బీడ్ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక యూపీఎస్ లో ఏడో తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. సూపర్‌వైజర్ రూప, హెచ్‌ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

అలరించిన బాలమేళా



కోస్గి: నూతన మండలం గుండుమాల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం నిర్వహించిన బాలమేళా ఆకట్టుకుంది. మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల వారు సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీపీ మధుకర్ రావు, జెడ్పీటీసీ సభ్యుడు ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

మక్తల్: వనాయికుంట అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం బాలమేళా నిర్వహించారు. సర్పంచ్ రాధ, హెచ్‌ఎం నర్సిములు, బాల్‌రాజ్, ఏఎన్‌ఎం సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ సమావేశ భవనంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి హాజరై మాట్లాడారు. అంచనా బడ్జెట్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు.చైర్‌పర్సన్ పావనీ, కమిషనర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: గ్రామాల అభివృద్ధికి పాటు పడదామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిన్నపొర్లలో 6,7 వార్డుల్లో రూ.5 లక్షల నిధులతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు–మనబడి పనులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవిప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షకీల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నన్ను, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

దామరగిద్ద: పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దామరగిద్ద, బాపన్‌పల్లి, లోకూర్తి, అన్నాసాగర్ గ్రామాల్లోని రైతువేదికల్లో కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 191 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 11 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించామన్నారు. అంతకుముందు మండల మహిళా సమాఖ్య సభ్యులు నూతనంగా కొనుగోలు చేసిన నూర్పిడి యంత్రం, ట్రాక్టర్‌లకు పూజ చేసి ప్రారంభించారు. త్వరలోనే 'డబుల్' ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. గొర్రెల పంపిణీ మరో రెండు నెలల్లో తిరిగి ప్రారంభిస్తామని, అదేవిధంగా దళితబంధు యూనిట్లు అందజేస్తామన్నారు. ఉల్లిగుండం నుంచి అన్నాసాగర్ మీదుగా నర్సాపూర్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని టెండర్ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తారని వివరించారు. సజనాపూర్ బీటీరోడ్డు మరమ్మతులకు రూ. 2 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అన్నాసాగర్ ఎస్సీ కాలనీలో మురుగునీటి కాల్వ నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ రాములు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సీడీపీ రూ.7 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ నర్సప్ప, జెడ్పీటీసీ లావణ్య, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ శశికళ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఈదప్ప, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లోకూర్తి గ్రామంలో పలుగ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాలతో ఎమ్మెల్యే వారిని సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆశన్న, నాయకులు పాల్గొన్నారు.